క్లుప్తంగా

డిజిటల్ కార్డుల సర్వే పరిశీలన



సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి

భువనగిరిటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుటుంబ సభ్యుల వివరాల సేకరణ, డిజిటల్ కార్డుల జారీ ప్రక్రియ భువనగిరి మున్సిపాలిటీలో గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా 15 వార్డుల్లో ఇంటింటి సర్వేను చేపట్టారు. ప్రతి టీంలో 5గురు సభ్యులతో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సర్వేను మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ రామాంజులరెడ్డిలు పరిశీలించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

భువనగిరి రూరల్ : మండలంలోని చీమలకొండూర్ గ్రామానికి చెందిన గాజుల భిక్షపతికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, చిక్కుల వెంకటేశం, ఎలిమినేటి కృష్ణారెడ్డి, చిన్నం శ్రీనివాస్, బీస కృష్ణ మూర్తి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్స్ అందజేత



ఫ్రీజర్ బాక్స్ అందజేస్తున్న దాతలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల గ్రామానికి చెందిన ఇరుకుల్ల రామలింగయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు ఇరుకుల్ల వెంకన్న, శ్రీనివాస్, రాంబాబులు గురువారం పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సంతోష్‌కుమార్, పంచాయతి కార్యదర్శి పెండెం విఘ్నేష్‌తో పాటు గ్రామస్తులు ఎర్కల స్వామి, మోతె యాదిరెడ్డి, కూరెల్ల రమేష్, బాషబోయిన సత్యనారాయణ, వేముల భిక్షం, గడ్డం అశోక్, పుట్ట నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మయ్యకు ఉత్తమ అధ్యాపక అవార్డు



అవార్డు అందుకుంటున్న లక్ష్మయ్య

మోత్కూరు : ఆర్‌కే కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసే ఉత్తమ అధ్యాపక అవార్డుకు పట్టణంలోని సంతోష్ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న తొంట లక్ష్మయ్య ఎంపికయ్యారు. హైదరాబాద్ ఎన్టీఆర్ ఆడిటోరియంలోని పొట్టి శ్రీరాములు కళా వేదికలో గురువారం జరిగిన కార్యక్రమంలో లక్ష్మయ్య అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌కే కళా సాంస్కృతిక కళా ఫౌండేషన్ సంస్థ ఫౌండర్ డాక్టర్ రంజిత్, స్వచ్ఛంద సేవకుడు భాస్కర్ గుప్తా, నటీమణులు సుందరీ, వాణి, శాలిని, శ్యామ్ పాల్గొన్నారు.

బొడిగె లక్ష్మయ్యకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

రామన్నపేట : మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలో గురువారం సీనియర్ న్యాయవాది, అభ్యుదయవాది బొడిగె లక్ష్మయ్య సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, తెలంగాణ ఉద్యమకారుడు చెరుకు సుధాకర్, నాయకులు ఎండీ జహంగీర్, మేక అశోక్‌రెడ్డి, పబ్బతి లింగయ్య, ఎస్‌కే చాంద్, హన్మంత్, బావండ్లపల్లి బాలరాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని బండ సోమారం గ్రామానికి చెందిన గుండెటి యాదగిరి ఇటీవల మృతి చెందాడు. చందుపట్ల పీఏసీఎస్ తరఫున బాధిత కుటుంబానికి గురువారం రూ.30 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహ రెడ్డి , డైరెక్టర్లు బల్గూరి మదుసూదన్ రెడ్డి, సుబ్బూరు మహేందర్, బూర్గు సౌజన్య, సీఈఓ దంతూరి నర్సింహ, గుర్రం నాగరాజు పాల్గొన్నారు.

క్షణక్షణం.. భయం భయం

- జనావాసాల మధ్య కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లు
- ఇళ్లపై వేలాడుతున్న విద్యుత్ తీగలు
- భయాందోళనలో ప్రజలు

అడ్డగూడూరు : ఇళ్ల ముందు కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లు, ఇనుప విద్యుత్ స్తంభాలు.. ఇళ్ల పైనుంచి వేలాడే విద్యుత్ తీగలు వేలాడుతుండడంతో క్షణక్షణం.. భయంభయంతో కాలం వెళ్లదీస్తున్నారు మండల ప్రజలు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో జనావాసాల మధ్య, పాఠశాలల సమీపంలో కంచెలేకుండా ట్రాన్స్ ఫార్మర్లు, ఇనుప విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. పలు చోట్ల విద్యుత్ తీగలు చేతికి అందే ఎత్తులో ఉండడంతో ఏక్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. లూజ్ లైన్ల కారణంగా షార్ట్ సర్క్యూట్ కావడంతో నిప్పురవ్వలు ఎగసి పడుతున్నాయని.. చినుకు పడిన.. చిన్న గాలి వీచిన కరెంట్ కట్ చేస్తుడడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోతున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు ఏర్పాటు చేయకపోవడంతో గతంలో కోతులు, కుక్కలు, ఆవులు, గేదెలు మృతి చెందిన సంఘటనలున్నాయి.

పొంచి ఉన్న ప్రమాదం

అడ్డగూడూరు, బొడ్డుగూడెం, గట్టుసింగారం , అజీంపేట ,కంచనపల్లి ,మానాయికుంట, లక్ష్మీదేవికాల్వ గ్రామాల్లో వ్యవసాయ బావుల వద్ద ,ఇళ్లపై, ప్రమాదకరంగా తీగలు వేలాడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. వాటిని సరి చేయాల్సిన విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ వలయాలు ఏర్పాటు చేయడంతో పాటు లూజ్ లైన్లు సరి చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు, సిబ్బంది తమ నిర్లక్ష్యాన్ని వీడి మండలంలోని పలుగ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను గుర్తించి పరిష్కరించా లని ప్రజలు కోరుతున్నారు.



అడ్డగూడూరులో రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

ఇబ్బందులు పడుతున్నాం



జనవాసాల మధ్య కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లు, ఇళ్లపై విద్యుత్ తీగలు వేలాడుతుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. వర్షాకాలం కావడంతో ఎ ప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం.

– వల్లంభట్ల శ్రీనివాస్‌రావు, గట్టుసింగారం

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న అనురాధ

ఆలేరురూరల్ : ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలకు రూ.2500 మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా నేటికి ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. అర్హులైన పేదలకు గ్యాస్ సబ్సిడీ పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. బీడీ కార్మికులకు జీవన భృతి కల్పించాలన్నారు. అనంతరం ఐద్వా నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షురాలుగా రాజబోయిన భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఐలి చంద్రకళ, ఉపాధ్యక్షురాలు స్వరూప ఎన్నికయ్యారు. కార్యక్రమంలో భాగ్య, అంజమ్మ, పద్మ, వజ్రమ్మ, నర్సమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న యానాల దామోదర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం): బునాదిగానికాల్వ పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బునాదిగానికాల్వ పూర్తి కావడం కోసం రూ. 400కోట్లు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బునాది కాని కాల్వ పూర్తయితే ఐదు మండలాలకు సాగునీటి తిప్పలు ఉండవన్నారు. సీపీఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు, బోడ సుదర్శన్, కుసుమని హరిశ్చంద్ర వలిగొండ మండల కార్యదర్శి పోలెపాక యాదయ్య, ఆలేటి బాలరాజు, గుర్రం రాజమణి పలువురు నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బతుకమ్మ వేడుకలు



భువనగిరి : బతుకమ్మ ఆడుతున్న జాగృతి కళాశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు



గుండాల : ఎంపీడీఓ కార్యాలయంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళా ఉద్యోగులు

భువనగిరి : పట్టణంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి కళాశాల మైదానంలో ఒక చోట పెట్టి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. సాంప్రదాయ దుస్తులతో విద్యార్థినులు బతుకమ్మ ఆడి పాడి సందడి చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి సూర్యనారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి, అధ్యాపకురాలు సుధ, సునిత, శ్రావణి, సోని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

యూనిటీ ఫార్మసీ కళాశాలలో..

భువనగిరి రూరల్ : మండలంలోని రాయగిరిలోని యూనిటీ ఫార్మసీ కళాశాలలో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలతో కళాశాలకు చేరుకుని ఆట, పాటలతో సందడి చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేసుకుంటూ సంప్రదాయ దుస్తులతో బతుకమ్మ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ పి.గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ అంపటి శ్రీనివాస్, డాక్టర్ ఎంఎస్ సరిత, ఏఓ సునీత, ఏ.ప్రియాంక, అనిత, పారిజాత, దివ్య, అమూల్యా, ఉమా, శ్వేత, సాహితి రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

వాత్సల్య కళాశాలలో..

మండలంలోని అనంతారం గ్రామంలో వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య విద్యా సంస్థల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్, డాక్టర్ దుర్గాప్రసాద్, గొల్లెపల్లి సురేష్, రామకృష్ణ, ప్రిన్సిపల్ బి.వెంకటరెడ్డి, వెంకటేష్, సురుగు కరుణాకర్, బేతాల నర్మద, గోదుమల ప్రతిభ, మధిర పరమేశ్వరి పాల్గొన్నారు.

కృష్ణవేణి హైస్కూల్‌లో..

రామన్నపేట : మండలకేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక్కపూలను సేకరించిన విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. వేడుకల్లో కరస్పాంటెండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి, ఉపాధ్యాయులు జానకి, ఉమారాణి, పూనం, మహాలక్ష్మీ, వినోద, మానస, మమత, విజయ, కరుణ, లావణ్య, చైతన్య, ధనలక్ష్మీ, శైలజ, శృతి, ఫారియా, అస్మా, కల్యాణి,స్నేహ, సుమలత రశీద్, మురళి, శ్రీనివాస్, నరేష్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో ..

గుండాల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయ మహిళా ఉద్యోగులు బతుకమ్మలు పేర్చి ఆడి పాడారు. ఈ వేడుకల్లో తహసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ దేవిక, డిప్యూటీ తహసీల్దార్ నీలిమ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్‌బేగం పాల్గొన్నారు.



భువనగిరిరూరల్ : బతుకమ్మలతో యూనిటీ ఫార్మసీ కళాశాల విద్యార్థులు



రామన్నపేట : కృష్ణవేణి హైస్కూల్‌లో..

దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

భువనగిరి : పట్టణంలో దేవి శరన్నవరాత్రోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. పట్టణంలో పలు కాలనీల్లో దుర్గా దేవి మండపాలను ఏర్పాటు చేసి అమ్మవారి విగ్రహాలను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆజాద్‌రోడ్డులోని శ్రీరామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో నెలకోల్పిన దుర్గాదేవి వద్ద ప్రత్యేక పూజలు చేశారు .

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా దేవి శరన్న వరాత్రోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని శివ యువజన సంఘం, మర్యాల, తిమ్మాపూర్, నాగినేనిపల్లి గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, కుషంగల సత్యనారయణ, కుక్కదువ్వు గణేష్,రాజేష్ పైలెట్, తంతపల్లి సత్తిరెడ్డి, పాపిరెడ్డి, పెంటారెడ్డి,ప్రవీణ్ గౌడ్, మోహన్ రావు, శివ యూత్ సభ్యులు కట్టా శ్రీకాంత్ గౌడ్, కృష్ణచారి, పండుగ రాజు, దామోదర్ గౌడ్,కేంసారం రావి, కుమార్, అనిత నేత, సంతు చారి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి, శ్రీబాలాజీ రామకృష్ణ, శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయాలు, గాంధీపార్క్‌తోపాటు పలు ప్రాంతాలలో అమ్మవారి విగ్రహాలను నెలకొల్పారు. . సీతారామచంద్ర స్వామి దేవాలయంలోని దుర్గాదేవి విగ్రహం వద్ద మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు–సంధ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, ప్రతినిధులు బొబ్బిళ్ల మురళి, పాశం సంజయ్‌బాబు, గోశిక నర్సింహ, ముత్యాల హన్మంతరెడ్డి, కాంశెట్టి చంద్రశేఖర్, పోలోజు శ్రీలతశ్రీనివాస్‌చారి, ఉప్పల కృష్ణ, కుసుమ, మొగుదాల రమేష్‌గౌడ్, తాడూరి పరమేష్, తొర్పునూరి పరమేష్, ఊడుగు మల్లేష్, బొబ్బిళ్ల ధనేష్‌కుమార్, శ్రీరాములు, బొడిగె బాలకృష్ణ, కాసుల వెంకటేశం, జక్కర్తి శేఖర్, చెరుకు లింగస్వామి, వర్కాల రాము తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంతోపాటు వెల్లంకి, సిరిపురం, బోగారం, నీర్నెముల, కక్కిరేణి, సూరారం, కుంకుడుపాముల గ్రామాల్లో గురువారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అందంగా అలంకరించిన మండపాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి తొలిరోజు పూజలు నిర్వహించారు. వేడుకల్లో మాజీ సర్పంచ్‌లు ఎడ్ల మహేందర్‌రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, పిట్ట క్రిష్టారెడ్డి, రాపోలు నర్సింహ, బడుగు రమేష్, పాలగోని నర్సింహ, పిట్ట రాంరెడ్డి, గోశిక చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలకేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సతీష్, మాటూరి శివ, మైసోల్ల శ్రీకాంత్, మైసోల్ల ప్రవీణ్, బచ్చు శ్రీనివాస్, రేగూరి అమరేందర్, తోట శేఖర్, కుంభం వెంకట రమణారెడ్డి,నాగెల్లి పాండు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : ఆజాద్‌రోడ్డులో నెలకొల్పిన దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న భక్తులు



చౌటుప్పల్ : రామాలయంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న భక్తులు



భూదాన్‌పోచంపల్లి : దుర్గామాత వద్ద కుంకుమార్చన చేస్తున్న మహిళా భక్తులు



మోత్కూరు : పూజలో పాల్గొన్న భక్తులు



బొమ్మలరామారంలో..



భూదాన్‌పోచంపల్లి : శివారెడ్డిగూడెంలో..

సామూహిక కుంకుమార్చన

భూదాన్‌పోచంపల్లి : మండలవ్యాప్తంగా దుర్గాదేవి శరన్నవ రాత్రోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో అమ్మవారి విగ్రహాలను నెలకోల్పి ప్రత్యేక పూజలు చేశారు. మార్కండేశ్వరస్వామి దేవాలయంలో నెలకోల్పిన దుర్గాదేవి వద్ద సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. శివారెడ్డిగూడెం, భీమనపల్లి గ్రామాల్లో నెలకోల్పిన అమ్మవారి వద్ద భక్తులు సహస్త్ర కుంకుమార్చన చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఉప్పునూతుల వెంకటేశ్, వారాల రేవంత్‌రెడ్డి, భగవాన్, సంతోష్‌శర్మ, రామకృష్టారెడ్డి, జైపాల్‌రెడ్డి, కల్కూరి శ్రీకాంత్, శ్రీనివాస్, పాండు, గుత్తికొండ మురళి, దోర్నాల భావనారుషి, కేమ నర్సింహ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకోల్పిన దుర్గాదేవి మండపం వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీ కోదండ రామ స్వామి ఆలయం ఆవరణలో నెలకోల్పిన దుర్గాదేవి వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: దేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా సంస్థాన్ నారాయణపురం, జనగాం, దుబ్బాల, సర్వేల్ గ్రామాల్లో గురువారం దుర్గాదేవి విగ్రహాలను నెలకోల్పారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

వైద్యశిబిరాల ఏర్పాటు అభినందనీయం



మాట్లాడుతున్న డీసీపీ రాజేష్ చంద్రా

భువనగిరి రూరల్ : గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని డీసీపీ రాజేష్ చంద్రా అన్నారు. మండలంలోని అనాజిపురం గ్రామంలో రోటరీ క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, పీడీ డీఆర్డీఏ నాగిరెడ్డి, ఎలక్ట్రిసిటీ అధికారి సుధీర్ కుమార్, కరిపే నర్సింగ్‌రావు, తాజా మాజీ సర్పంచ్ ఏదునూరి మల్లేశం, కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, ఇటికాల దేవేంద్రచారి, శెట్టి బాలయ్య, పడమటి జగన్‌మోహన్ రెడ్డి, బండారు శ్రీనివాస్‌రావు, పలుగుల ఆగేశ్వర్ రావు, పడాల బాస్కర్ గౌడ్, బోగ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఈదురు గాలులతో వర్షం.. పంటలకు నష్టం



అడ్డగూడూరులో నేలవాలిన వరి పంటను పరిశీలిస్తున్న ఏఈఓ దయాకర్

అడ్డగూడూరు : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బుధవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో పత్తి, వరి చేలు నేలవాలాయి. గురువారం మండల వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేశారు.



ఇంద్రియాలలో నేలవాలిన వరిపంటను చూపిస్తున్న రైతు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలో బుధవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో చేతికొచ్చి వరిపంట నేలకొరిగింది. పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించి ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని వేడుకొంటున్నారు. గురువారం సాయంత్రం పట్టణంలో భారీ వర్షం కురిసింది. దీంతో మెయిన్‌రోడ్డుపై వర్షపునీరు నిలిచి మడుగును తలపించింది. ఈ మార్గంలో వెళ్లే ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.



పోచంపల్లిలో మెయిన్‌రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

నీటి సమస్య తలెత్తకుండా చూడాలి



ఆత్మకూరు(ఎం) : మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కరుణాకర్



వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న డీఈ ప్రశాంత్ కుమార్

ఆత్మకూరు(ఎం): గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ కరుణాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాఆరు. మంచినీటి సహాయకులు మెలకువలను నేర్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ రాములు నాయక్, ఏఈ మోహన్‌షా పలువురు అధికారులు పాల్గొన్నారు.

సురక్షిత మంచినీటిని అందించాలి

వలిగొండ : ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ప్రశాంతికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీ సహాయకులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జితేందర్ రెడ్డి , డీఎల్‌పీఓ ప్రతాప్ నాయక్ , ఎంపీఓ కేదారేశ్వర్, ఏఈ మహేష్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

గోకారం చెరువును గోదావరి జలాలతో నింపాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

వలిగొండ : మండలంలోని గోకారం రామసముద్రం చెరువును గోదావరి జలాలతో నింపి మినీ రిజర్వాయర్‌గా ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. గురువారం మండలంలోని గోకారంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గోకారంలోని రామసముద్రం చెరువు నుంచి నార్కట్‌పల్లి వరకు నీరు సరఫరా అవుతుందన్నారు. ఇటీవల చెరువులో మట్టి కూరుకుపోయి నీటి సామర్థ్యం తగ్గి కింది గ్రామాలకు నీరు సరిగా సరఫరా కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజ్, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, తుర్కపల్లి సురేందర్,కవీడే సురేష్ పబ్బు నారాయణ,నారీ జంగయ్య నారి రామస్వామి,పబ్బు యాదగిరి దేశపాక బాబు,రావుల ఈశ్వరయ్య గంజి శ్రీనివాస్,తొర్పునూరి శంకరయ్య పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

మోటకొండూర్: సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త మమత అన్నారు. గురువారం మండల కేంద్రంలో నేల ఆరోగ్యం జీవన ఎరువుల వాడకం అనే అంశంపై శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పత్తి, వరి వివిధ పంటల సాగు దిగుబడి పెంచుకోవాల్సిన పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కుమార్, బిందు, సాయి స్పందన, హర్షిత, ఉషారాయ్, శివాణి, బుగ్గ వెంకటేష్, ఐలయ్య, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా శ్రీను



మోత్కూరు : పట్టణానికి చెందిన జూనియర్ లైన్‌మన్ పురుగుల శ్రీను బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా సర్కిల్ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అదే విధంగా సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మోత్కూరు లైన్ ఇన్‌స్పెక్టర్ కూరాకుల అంజయ్య ఎన్నికయ్యారు. గురువారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విద్యుత్ ఉద్యోగుల మెరిట్ ఆధారంగా సీనియార్టీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మక్తాల నర్సింహకు సన్మానం

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కో ఆప్షన్ సభ్యుడిగా ఎన్నికైన పట్టణ కేంద్రానికి చెందిన అడ్వకేట్ మక్తాల నర్సింహ గౌడ్‌ను గురువారం బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం కలిసి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్‌రెడ్డి, కృష్టారెడ్డి ఉన్నారు.